RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 22 శుక్రవారం సంపుటి : 27 సంచిక : 281



2లో

# వైకాపా లో ఆదిపత్య పోరు..

- ఎమ్మెల్యే ఎదుటే బాహాబాహికి దిగిన వైనం
- జగనన్న జన్మదిన వేడుకల్లో నే నాయకుల బూతు పురాణం

# సంక్షేమ రథసారథి జగనన్న

- ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు
- రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అన్నాను, జగనన్న ను అత్యధిక మెజారిటీ తో గెలిపిద్దాం



అగ్ని న్యూస్,గిద్దలూరు: ప్రజా సంక్షేమ పథకాల రథసారథి మన ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అని పలువురు వైసీపీ నాయకులుపేర్కొన్నారు. గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు ఆదేశాల మేరకు గురువారం గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రోడ్డులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జగనన్న పుట్టినరోజు వేడుకల్లో వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయ ఆవరణలో వైసీపీ నాయకులు భారీ కేక్ ను కట్ చేసి ముఖ్య మంత్రి జగనన్న కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచుతూ 2లో

# జనం దొంగ ను పట్టించారు...!

## పోలీసులు దొర లా బయటకు పంపారు..!!




అగ్ని న్యూస్, మార్కాపురం: దొంగలను పట్టుకోవడం పోలీసుల విధి. దొంగల ను పట్టుకొనిజనాలకు రక్షణగా ఉండ డం వారు చేయాల్సిన ప్రథమ కర్తవ్యం. అయితే మార్కాపురం పోలీసుల తీరు ఇందుకు విరుద్ధంగా ఉంది. జనమే దొంగను పట్టుకొని,పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అప్పగించినా పోలీసులు ఏమాత్రం పట్టించుకోకుండా,దొంగను దొర బాబుల బయటికి పంపిన వైనం విడ్డూరంగా ఉంది. వివరాల్లోకి వెళితే మార్కాపురం పట్టణ పరిధిలో ఓ దొంగ ఏకంగా ఇరుప రాడ్లను దొంగిలించాడు. ఏ అర్ధరాత్రి అపరాత్రో కాదు సాయంత్రం ఏడు గంటల వేళ దర్జాగా దొంగతనాలు చేస్తూ జనానికి పట్టుబడ్డాడు. అతన్ని పోలీసులకు అప్పగించారు. మరు నాడు అప్పగించిన వాళ్ళు వెళ్లి, దొంగను విచారించారా? ఏం చెప్పాడంటే..,పిలిపిస్తు న్నాం రాలేదంటూ తప్పించుకునే ధోరణితో సమాధానం ఇవ్వడం ఆశ్చర్యాన్ని కలిగించే విషయం. దొంగ దొరికితే పోలీసులు సాధారణంగా, కొట్టి నిజాలు చెప్పించి ఉన్నవి లేనివి రికార్డ్ చేసి కేసులు నమోదు చేస్తుంటారు. అయితే మార్కాపురం పోలీసులు దొంగల పట్ల ఎందుకో గాని ఆపరమితమైన జాలిని చూపిస్తున్నారు. 2లో

# ఎరిక్షన్ బాబు గెలుపు నల్లేరుపై నడకేనా...?

- పులివెందుల కుప్పం కానుందా?
- సురేష్ పోకడతో మారిన లెక్కలు

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: యర్రగొండపాలెం నియోజకవర్గం మొట్టమొదటి నుండి మరో పులివెందులగా పేరుగాంచింది.కానీ నియోజకవర్గంలో ప్రస్తుతం లెక్కలు మారాయి అని నిజమైన వైకాపా సానుభూతిపరులు కార్యకర్తలు అంటున్నారు.నియోజకవర్గం మొట్ట మొదట నుండి దివంగత వైయస్సార్ కు అనుకూలంగా ఉన్నా కూడా ప్రస్తుతం వైపాలెం అభ్యర్థి ఎవరో ఎవరికీ తెలియని పరిస్థితి.నియోజకవర్గంలో ప్రస్తుతం లెక్కలు మారనున్నా యని పులివెందులలా పేరుగాంచిన ఎర్రగొండపాలెం మొట్ట మొదటిసారి కుప్పంగా మా రనుందని వైకాపా వర్గాలు అంటున్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవ చ్చు. విషయానికి వస్తే తెదేపా ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన ఎరిక్షన్ బాబు తను బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో కాళ్లకు బలపాలు కట్టుకొని పర్యటనలు చేసి ఉన్నారు. ప్రతి గృహాన్ని సందర్శించారు.ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నారు.నాయకుడికి కావలసిన లక్షణం ప్రతి ఒక్కరిని కలవడం ఇందులో ఆయన పూర్తి స్థాయిలో సఫలీకృతమయ్యారని తెదేపా వర్గాలతోపాటు వైకాపా వర్గాలు సైతం తెలియజేయడం విశేషం. గతంలో తెదేపా అభ్యర్థి ఎవరో తెలియని పరిస్థితి నెలకొందని ప్రచారాలు నిర్వహించిన వైకాపా వర్గీయులు, ప్రస్తుతం పులివెందుల వలె పేరుగాంచిన ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో తమ అభ్యర్థి ఎవరో ? ఎవరు వస్తు న్నారో అని అయోమయ స్థితిలో ఉన్న మాట మాత్రం వాస్తవం.ప్రస్తుతం వైకాపా అధి ష్టానం మంత్రి సురేష్ని కొండపికి బదిలీ చేసిన నేపథ్యంలో ఈ ప్రాంతంలో సరైన అభ్యర్థి లేక స్థానిక నాయకులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.మంత్రి సురేష్ నియోజక వర్గంలో పూర్తిస్థాయిలో అధిష్టానం నిర్ణయం మేరకు ప్రతి పథకాన్ని లబ్ధిదారులకు అందజేసి ఉన్నారు. కానీ స్థానికంగా ఉన్న కొందరు నాయకుల అత్యుత్సాహం పరిమి తి మించడంతో మంత్రి సురేష్ పై అనేక అపవాదులు వెలుపడ్డాయి. కానీ ప్రజలలో మాత్రం నిజమైన కార్యకర్తలలో మంత్రి సురేష్ మాత్రమే తమకు ఉండాలని 2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth
22 శుక్రవారం,డిసెంబర్ 2023

## జగనన్న పాలన జనరంజకం...

### అందుకు ఉదాహరణే ప్రజాభిమానం





అగ్ని న్యూస్, పొదిలి: జగనన్న పాలన జనరంజకం... అందుకు ఉదాహరణే ప్రజాభిమానమని మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పొదిలి వైసిపి పట్టణ అధ్యక్షురాలు నూర్జహాన్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనం దొంగ ను పట్టించారు...! పోలీసులు దొర లా బయటకు పంపారు..!!

బాధితులు పదేపదే స్టేషన్ కి వస్తే దొరికిన దొంగ ఎస్సి అని, మీద ఎస్సీ కేసు పెడతారంటూ వీరిని హెచ్చరించడం కూడా గమనించాల్సిన విషయం. దొంగల కోసం పోలీసులు ప్రత్యేకంగా ఒక వ్యవస్థ ఏర్పాటు చేసి, లక్షల ఖర్చుపెట్టి దొంగలను పట్టుకోవడం ఆనవాయితీ. అయితే ఇక్కడ దొరికిన దొంగను దొరలా బయటకి పంపి, ఫిర్యాదు చేసిన వారిని బెదిరించే పరిస్థితుల్లో పోలీసులు ఉండటం సిగ్గుచేటు. జిల్లా స్థాయిలో ఎస్పీలు మానిటరింగ్ పేరు తో పోలీస్ వ్యవస్థను ఆధునికరిస్తున్నామంటూ కథలు చెప్తుంటే, ఇక్కడ దొరికిన దొంగలను కూడా విచారించలేని ధీనస్థితిలో పోలీసులు ఉండడం గమనించొచ్చు. వారాలు గడుస్తున్నా దొంగ జాడలేదు. మరి పట్టణంలో తరచుగా చోరీలు చోటు చేసుకుంటున్నాయి. ఈ దొంగతనాల వెనుక ఎవరి హస్తం ఉందో కాస్త ఆలోచిస్తే అర్థమవుతుంది.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# వైకాపా లో ఆదిపత్య పోరు..

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఆధిపత్య పోరు బహిర్గతమైంది.సాక్షాత్తు ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ఎదుటే నాయకులు ఒకరికొకరు ధూషించుకున్నారు. చొక్కాలు పట్టుకునే వరకు వెళ్లారు. నువ్వెంత అంటే నువ్వు ఎంత అంటూ బూతు పురాణం లంఘించుకున్నారు. మధ్యలో మరో నాయకుడు జోక్యం చేసుకోకపోతే, ముఖ్యమంత్రి జగనన్న జన్మదిన వేడుకల్లో చొక్కాలు చించుకొని రోడ్డున పడే పరిస్థితి వచ్చి ఉండేది. ఓ నలుగురు పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారు అంటూ పట్టణానికిచెందిన ప్రముఖ నాయకుడు పదేపదే కామెంట్లు చేస్తున్నారనే కారణం ఈ గొడవకు కారణంగా తెలుస్తోంది. ఇదే విషయాన్ని సదరు పట్టణ నాయకుని తో , నలుగురిలో ఒకరు నిలదీశాడు. దీనికి ఆ నాయకుడు గట్టిగానేఎదురు తిరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.మీ నలుగురే ఎమ్మెల్యే ని గెలిపించండి అంటూ ఆ నేత వాయిస్ పెంచడంతో గొడవ చిలికి చిలికి గాలి వాన అయింది. ఈ క్రమంలోనే ఆ నేతలు ఒకరి మీదకు ఒకరు వెళ్ళారు.చొక్కాలు పట్టుకునే వరకు వ్యవహారం వెళ్ళింది. దీంతో ప్రక్కనే ఉన్న మరోనేత విడదీయడం తో గొడవ సద్దుమణిగింది. చొక్కాలు పట్టుకోవడం జరిగి ఉంటే, జగనన్న జన్మదిన వేడుకలు రసాబస గా మారి ఉండేవి.మొత్తం మీద ఎన్నికలు తరుముకొస్తున్న వేళ పార్టీ లో ఆదిపత్య పోరు, వర్గపోరు ఇలా బజారు పాలు కావడం పట్ల పార్టీ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సంక్షేమ రథసారథి జగనన్న

సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు, యాచకులకు నాయకులు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ రాష్టంలో మన జగనన్న ప్రతి పేదింటి ప్రజల పెద్ద కొడుకుగా,అవ్వాతాతల ముద్దుల మనవడిగా, ఆడపడుచులకు అన్నగా, విద్యార్థులకు మేన మామగా, రైతుల పాలిట ఆపద్భాంధవుడిగా,బడుగు బలహీన వర్గాల ఆశాదీపంగా పేరు పొందారన్నారు. దివంగత నేత రాజన్న ఆశయ వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న జనహృదయ నేత అని కొనియాడారు.మనమందరం రాబోయే ఎన్నికల్లో జగనన్న కు,ఎమ్మెల్యే అన్నా రాంబాబుకి అండగా నిలిచి అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవాలన్నారు. ముందుగా పలువురు నాయకులు రాచర్ల గేట్ సెంటర్లోని దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నియోజకవర్గ పరిధిలోని, ఆరు మండలాల్లో ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశాల మేరకు వైసీపీ నాయకులు జగనన్న వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ నరసింహారెడ్డి, కోట నరసింహులు, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ లు ఆర్డీ రామకృష్ణ, కడలి దీపిక, ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైసీపీ నాయకులు,కౌన్సిలర్లు, కో -ఆప్షన్ సభ్యులు, వైసీపీ అనుబంధ విభాగాల కార్పొరేషన్ డైరెక్టర్ సభ్యులు,పలు రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులు, టౌన్ కన్వీనర్, జెసియస్ ఇంచార్జి, సచివాలయ కన్వీనర్ లు, గృహ సారదులు, మహిళలు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎరిక్షన్ బాబు గెలుపు నల్లేరుపై నడకేనా...?

ఇప్పటికి కోరుతుండడం విశేషం. మంత్రి సురేష్ పోకడతో తప్పనిసరిగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ మొట్ట మొదటిసారి మరో పులివెందులలా పేరు తప్పించి కుప్పం వలే మారనుందని ప్రతిపక్షంతో పాటు అధికారపక్షం సైతం తెలియజేస్తున్నారు. అందుకు కారణం కూడా లేకపోలేదు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మరోసారి మంత్రి సురేష్ బరిలో నిలుస్తారని నియోజకవర్గ ప్రజలు భావించి ఉన్నారు.కానీ అధిష్టానం సురేష్ ని కాదని ఈ ప్రాంతంలో నూతన ఇన్చార్జికిబాధ్యతలు అప్పగిస్తామని ప్రకటనలు చేసినా అది మాత్రం ఈరోజు వరకు వేచి చూడవలసిన పరిస్థితి. ఎన్నికల సమయం తక్కువగా ఉండడం ప్రస్తుతం ఉన్న అభ్యర్థిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడం సమాన బలాలు ఉన్న ఎరిక్షన్ బాబు పూర్తిస్థాయిలో నియోజకవర్గంలో పట్టు సాధించడం ఒకరకంగా వైకాపాకు మాత్రం భవిష్యత్తులో తీయని దెబ్బ మాత్రం తగలడం ఖాయం. నేటికీ ఎర్రగొండపాలెం వైకాపా అభ్యర్థి ఎవరో తెలియని పరిస్థితిలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ఉన్నారు. మరోవైపు ఎర్రగొండపాలెం అభ్యర్థిగా నూతన అభ్యర్థులనుఎంపిక చేయడానికి అధిష్టానం కు కత్తి మీద సాములా మారిన మాట మాత్రం జగమెరిగిన సత్యం. మరి ఎర్రగొండపాలెం మరో పులివెందుల వలె మారనుందా లేక మొట్టమొదటిసారి ఎరిక్షన్ బాబు కోట బద్దలు కొట్టడానికి సమయుక్తంగా ఉన్నారా వేచి చూడాలి.మరో పులివెందుల కోటలు బద్దలు కొట్టడానికి తెదేపా వర్గీయులతో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు తమకు అనుకూలంగా ఉన్నారని ఆ పార్టీ వర్గాలు తెలియజేస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థి ఎవరు తెలియని దుస్థితి మొట్టమొదటిసారి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో నెలకొని ఉంది.

#### ప్రతి కుటుంబానికి ఉచిత గ్యాస్ కనెక్షన్

## ఉజ్వల యోజన లక్ష్యం



అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రతి కుటుంబానికి ఉచిత గ్యాస్ కనెక్షన్ ఉజ్వల యోజన లక్ష్యమని బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మద్దెల లక్ష్మీదేవి తెలిపారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచితంగా, గ్యాస్ పొయ్యి, సిలిండర్ కు అర్హులైన లబ్ధిదారులకు గురువారం సిలిండర్ స్టవ్ లు అందజేశారు. ఈ సందర్భంగా మద్దెల లక్ష్మి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల కుటుంబ మహిళల సంక్షేమం కొరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2016, మే 1 న ప్రారంభించి, ఇప్పటికి 8 కోట్ల కుటుంబాలకు ఉజ్వల పథకం కింద గ్యాస్ పొయ్యిలు సిలిండర్లు అందించారని, ప్రతి పేద కుటుంబానికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడిమర్రి శ్రీనివాసరావు, పట్టణ ఉపాధ్యక్షులు గోనుగుంట్ల శ్రీధర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పొట్టి గురువాదం తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థినిలకు ట్యాబ్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కె.పి



అగ్ని న్యూస్,మార్కాపురం: సి యం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ( బాలికల)లో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, వైస్ ఛైర్మన్ 2 అంజమ్మ శ్రీనివాస్,ఎంపీపీ పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, వైకాపా నాయకులు సూరెడ్డి రామసుబ్బారెడ్డి, ఎంఈఓ రామదాసు నాయక్, ఎంపీడీవో చందన, హెచ్ఎం చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టెక్నాలజీని మంచికి ఉపయోగించుకోవాలి




అగ్ని న్యూస్,గిద్దలూరు: టెక్నాలజీని మంచికి ఉపయోగించుకోవాలని గిద్దలూరు ఎంపీపీ కడప లక్ష్మి తెలిపారు.గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులకు వరుసగా రెండో ఏడాది ట్యాబుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యం పి పి కడప లక్ష్మి మాట్లాడుతూ జగనన్న జన్మ దిన సందర్భంగా గిద్దలూరు కస్తూరి బాలికల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ట్యాబుల పంపిణీ చేయడం జరిగిందని విద్యార్థులందరూ ఈ ట్యాబుల ద్వారా నేడు విద్యారంగంలో జరగబోయే టెక్నాలజీని మంచిగా ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు కడప వంశీధర్ రెడ్డి ,వైస్ ఎంపీపీలు, నగర పంచాయతీ వైస్ ఎంపీపీలు, వార్డ్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, పలు వైసిపి నాయకులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరిస్తే... భవిష్యత్ కార్యక్రమాలకు మద్దతిస్తాం

### - అందె





అగ్ని న్యూస్,మార్కాపురం: సమస్యలు పరిష్కరిస్తే భవిష్యత్ కార్యక్రమాలకు మద్దతుగా నిలబడతామని ఏఐటియుసి నాయకులు అందె నాసరయ్య తెలిపారు. అంగన్వాడీల సమ్మెలో భాగంగా 10 రోజు గురువారం కోర్ట్ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. అనంతరం నిరహార దీక్షలకు గజ్జలకొండ సెక్టార్ లీడర్ రమాదేవి నాయకత్వంలో దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ నాయకులు అందె నాసరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, బడుగు,బలహీన వర్గాలు, బాలింతలకు, చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారము అందజేస్తున్న, గౌరవ వేతనంతో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు, ప్రభుత్వం ప్రకటించిన గ్రాట్యుయేటి, కనీస వేతనం, ఉద్యోగ భద్రత,రిటైర్మెంట్ బెనిఫిట్స్, తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని గత 10 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతూ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన కోరికలు పరిష్కరించాలని భవిష్యత్తులో జరగబోయే కార్యక్రమాలకు మద్దతుగా నిలబడతామని వారు తెలియజేశారు. వారితోపాటు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పందిటి రూబేను ఏఐటీసీ జిల్లా నాయకులు షేక్ కాసిం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా బాల నాగయ్య, సిపిఐ నాయకులు డి కాశయ్య, పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నేడు టి డి పి కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: నేటి ఉదయం 10 గంటలకు యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు యర్రగొండపాలెం నియోజకవర్గం టి డి పి ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. వాక్యమును అందించుటకు దేవుని సేవకులు గూడూరి రవికుమార్, ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ గ్లోబల్ అండ్ పీస్ వినిస్ట్రీ కనిగిరి వారు హాజరవుతారని తెలిపారు. కావున యర్రగొండపాలెం నియోజకవర్గం లోని ఐదు మండలాల పాస్టర్స్, క్రైస్తవ సోదరులు,. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నూతన సబ్ కలెక్టర్ ను కలిసిన వి ఆర్ ఓ ల సంఘం



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం డివిజన్ కి నూతనంగా వచ్చిన సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను విలేజ్ రెవిన్యూ అధికారుల సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సబ్ కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు రంగయ్య, విలేజ్ రెవిన్యూ అధికారులు షేక్ బడే సాహెబ్, గాలిబు, గురవయ్య తదితరులున్నారు.

పంతులు మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

- డాక్టర్ బి సీతారామశాస్త్రి



అగ్ని న్యూస్, మార్కాపురం: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని డాక్టర్ బి సీతారామశాస్త్రి తెలిపారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మార్కాపురం లోని శ్రీ రెడ్డి మహిళా జూనియర్ కళాశాలలో గురువారం మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించారు. ఈ సైన్సుసంబరాలకు చెందిన ప్రశ్నా పత్రాలను సీతారామశాస్త్రి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ బాచిమంచి సీతారామశాస్త్రి, వేమన మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారపురెడ్డి భారతమ్మ, కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు జంకె సుబ్బారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా సమత నాయకురాలు ఆర్.ఎం. ఝాన్సీ పాల్,జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, యుటిఎఫ్ నాయకులు ఒద్దుల వీరారెడ్డి, బి శ్రీరాములు, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్,సయ్యద్ రఫీ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి సీతారామశాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, పాఠ్యాంశాలను అవగాహనతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. వేమన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారపరెడ్డి భారతమ్మ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు.జన విజ్ఞాన వేదిక మండల నాయకులు టంగుటూరి సుధాకర్, కొండేపోగు ప్రదీప్ కుమార్, పట్టణ నాయకులు ఓబినబోయిన రామాంజనేయులు,మండ్లా సాయిబాబు, కే మల్లికార్జునకే.శశిధర్, నరసయ్య, ఎస్కే మస్తాన్, ఎనిబెర రాజు,గోళ్ల సురేంద్ర, ఏ శంకర్ రెడ్డి, జి సాయికృష్ణ, కే రంగయ్య, మహమ్మద్ బాబు, ఏనుగుల శివ, ఎస్ టి యు రాష్ట్ర నాయకులు మండ్ల సజీవ రాజు, ఎస్కే యాసిన్,జే వెంకటేశ్వరరెడ్డి, మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజా రవాణా అధికారి ఉద్యోగ వ్యతిరేక విధానాలకు నిరసనగా గేట్ మీటింగ్




అగ్ని న్యూస్,మార్కాపురం: ఏపీ పిటిడి (ఏ పి ఎస్ ఆర్ టి సి) ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ రెండు రోజుల పిలుపుమేరకు గురువారం మార్కాపురం డిపో వద్ద జోనల్ సహాయ కార్యదర్శి సోమయాజుల శాస్త్రి అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ జనార్ధనరావు మాట్లాడుతూ సస్పెన్షన్, రిమూవ్స్ అయిన ఉద్యోగుల అప్పీల్స్ ను వెంటనే పరిష్కరించాలని, చిన్నచిన్న డ్యామేజీలకు అధిక పనిష్మెంట్లను ఇవ్వడం మానుకోవాలని, ప్రయాణికుల నుంచి వచ్చిన కంప్లైంట్స్ పై ఇరుపక్షాల విచారణ జరిపిన తరువాత చర్యలు తీసుకోవాలే గాని ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు. అలాగే జిల్లా స్థాయిలో కండక్టర్ల,డ్రైవర్ల డ్యూటీ చార్టులను వెంటనే వేయాలి, ఉద్యోగుల పనిష్మెంట్లపై ఆర్ టి సి లో సురేంద్ర బాబు ఐ పి ఎస్ వి సి, యం డి ఇచ్చిన2019 సర్క్యులర్ ను మాత్రమే అమలు పరచాలని డిమాండ్ చేసినారు. మార్కాపురం డిపోలో గ్యారేజీ అధికారి అయిన యం ఎఫ్ యూనియన్ పక్షపాతి గా వ్యవహరిస్తూ గ్యారేజ్ లోని మెకానికులను, శ్రామికులను చాలా ఇబ్బంది పెడుతున్నారన్నారు. సెలవులు అడిగితే నీ ఇష్టం వచ్చింది చేసుకోపో అంటున్నారని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎవరు వచ్చినా నేను మాట్లాడను అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కావున ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ గేట్ మీటింగ్ లో రీజనల్ ప్రచార కార్యదర్శి శేఖర్ నాయుడు, డిపో అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గ్యారేజీ అధ్యక్ష కార్యదర్శులు రాజేష్, మోహన్ రావు లతోపాటుగా అత్యధిక మంది పాల్గొన్నారు.

## ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు



అగ్ని న్యూస్, ఒంగోలు: ఒంగోలు లోని వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ముందుగా స్వర్గీయ వైయస్సార్ కి ఘన నివాళులర్పించారు. అనంతరం సిఎం జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు చెపుతూ కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి , యువనేత బాలినేని ప్రణీత్ రెడ్డి , మేయర్ గంగాడ సుజాత, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.


## ఘనంగా సి యం జగన్ జన్మదిన వేడుకలు

### - పంచాయితీ రాజ్ అతిథి గృహంలో రక్తదాన శిబిరం



అగ్ని న్యూస్,మార్కాపురం:రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గడియార స్తంభం వద్దగల వై యస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి సి యం జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పంచాయితీ రాజ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరం లో ఎమ్మెల్యే తో పాటు వాలంటీర్లు, కళాశాల విద్యార్థులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు హాజరై రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్ కనకదుర్గ, నాయకులు షంషీర్ అలీ బెగ్ లు ఉన్నారు.

08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా






ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


RK అగ్నిన్యూస్ The Power Of Truth



# లంచా అవతారం ఎత్తిన తూనికలశాఖ అధికారులు..!!




## - ఇంతకీ ఎవరా రమేష్ ?

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

తూనికలు కొలతలశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలో భాగంగా తర్లపాడు గ్రామంలో గురువారం మురళీకృష్ణ పాల డైరీ తనిఖీ చేశారు. తనిఖీ చేసిన అధికారులు ఇన్స్పెక్టర్ షేక్ రియాజ్,పొదిలికి చెందిన షేక్ మోసిన్లు. కాటాలు సరిగ్గా లేవంటూ బెదిరింపుకు దిగారు. అనంతరం బేరం సెట్ చేసుకొని 15 వేల రూపాయలు తీసుకొని 5000 మాత్రమే చలానా ఆన్లైన్ బిల్లు ఇవ్వడం జరిగింది. విషయం తెలుసుకున్న డైరీ నిర్వాహకులు అదేంటి మీ పక్కన ఉన్నటువంటి రమేష్ అనే వ్యక్తికి ఆన్లైన్ పేమెంట్ చేయడం జరిగింది, అని అడగగా ఆందోళన పడిన ఆ అధికారులు వెంటనే కాటా కి ముద్ర పేరిట పదివేల బిల్లు సృష్టించి డైరీ నిర్వాహకులకు వాట్సప్ చేయడం జరిగింది. కాటాకి ఎలాంటి ముద్రలు , ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా వెళ్లిపోయారు. ఇదేంటి అని డైరీ నిర్వాకులు ప్రశ్నించగా శ్రీ విఘ్నేశ్వర వైన్స్ స్కేల్స్ అనే పేరు మీద మ్యానువల్ రిసిప్ట్ఇవ్వడం జరిగింది. మరి ఈ 10,000 ఎవరు తీసుకున్నారు అర్థం కాని పరిస్థితి. తూనికలు కొలతల శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా షాపుల మీద దాడులు చేసి, అందినకాడికి దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని జనం చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వ్యాపార వర్గాలు వేడుకుంటున్నాయి.



# నాణ్యమైన నిరంతరాయ విద్యుత్తును అందించడమే ప్రభుత్వ లక్ష్యం




**- సి పి డి సి ఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ కే వి జి సత్యనారాయణ**

అగ్ని న్యూస్, మార్కాపురం: రైతుల, ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సి పి డి సి ఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ కే వి జి సత్యనారాయణ తెలిపారు.పట్టణంలోని డివిజన్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని ఏఈలు, డీఈలు, విద్యుత్ శాఖ అధికారులతో ఒంగోలు సి పి డి సి ఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ కే వి జి సత్యనారాయణ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులకు 9 గంటల కరెంటు అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో 24 గంటలు కరెంటు అందించే విధంగా విద్యుత్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వ సర్వీసులు మినహాయించి సుమారు 380 కోట్ల వేరియర్స్, మార్కాపురం డివిజన్ ప్రాంతంలో 70 కోట్ల వేరియర్స్ ఉన్నాయని తెలిపారు. ఈ వారంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారి వారి పరిధిలో ఉన్నటువంటి వేరియర్స్ ని పరిశీలించి డబ్బు కట్టని కనెక్షన్లు తొలగించే విధంగా సూచించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలోఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి నాగేశ్వరరావు, స్థానిక ఏడి నాయక్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

